
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 4 అక్టోబర్ 2023
5
తిరుపతి





గూడూరులో...

మనసున్న మారాజులు

శవాన్ని పూడ్చడానికి భూములు ఆదర్శగ్రామంగా 'పాతగుంట'



మానవత్వం పరిమళించింది.... మంచితనం ఇంకా బతికేఉందని పాతగుంటవాసులు నిరూపించారు. సాధారణంగా మనిషి చనిపోతే అద్దె ఇంట్లో ఉంచడానికి ఆక్షేపించే కాలమిది. బయట చనిపోతే శవాన్ని ఊర్లోకి కూడా రానివ్వని కఠిన మనస్కులను మనం ఎందరినో చూశాం. అయితే అందరూ మనుషులేనని పాతగుంట గ్రామస్తులు చాటుకున్నారు. భూమిలేని ఓ నిరుపేద సోమవారం మృతిచెందాడు. తన భూమిని స్మశానంగా మార్చుకోడానికి ఓ రైతు ముందుకొచ్చారు. ఆ ఊరిలో ఓ రైతే కాదు, అందరూ అలానే ఉన్నారా? అనిపించింది. ఈ మంచిమనుష్యుల మానవత్వాన్ని సమాజానికి చాటి చెప్పే ప్రయత్నం 'ప్రజాశక్తి' తీసుకుంది. వివరాలిలా ఉన్నాయి.

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పాతగుంటలో విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన (బిసి) వెంకటేష్ ఆచారి (61) అలియాస్ బిల్లాచారి అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున ఇంటి వద్ద తుదిశ్వాస వదిలారు. అతనికి ఇద్దరు కొడుకులు. జీవనం నిమిత్తం తిరుపతిలో సెటిలయ్యారు. వెంకటేష్ ఆచారి, అతని భార్య సొంతూరులోనే కొయ్యపని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. కొడుకులు, బంధువుల కంటే ఆ ఊరి జనం మానవత్వం చాటారు. ఆ ఊరిలో 'రెడ్డి' సామాజికవర్గానికి చెందినవారు ఎక్కువ. వెంకటేష్ ఆచారి చనిపోయిన వెంటనే బంధువులందరికీ తెలియజేశారు. సోమవారం సాయంత్రం ఐదు గంటలకు అంత్యక్రియలు జరిగితే వచ్చే బంధువుల కోసం ఊరంతా చందాలు వేసుకుని వంట చేశారు. దళితులు చనిపోతే తమ పొలాల వైపు కూడా వెళ్లకూడదని పెత్తందారులు అడ్డుకుని దాడిచేసుకుని కోర్టుకెళ్లిన వైనం మనకు తెలుసు. ఆ ఊరిలో అలా లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎవరు చనిపోయినా తమ పొలాలను స్మశానంగా అవకాశమిస్తున్నారు. పంట ముఖ్యం కాదని, మనుష్యులు ముఖ్యమని పొలం లేని నిరుపేదలకు ఆ ఊరి వాసులు తమ పొలాల్లో పూడ్చుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అలాంటి ఘటన పాతగుంటలో వెలుగుచూసింది.

మా ఊళ్లో స్మశానం 5 కిలోమీటర్లు : వెంకటేష్‌రెడ్డి, పాతగుంట



మా ఊళ్లో స్మశానం ఉంది. అయితే ఐదు కిలోమీటర్ల దూరం పోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం దారి కల్పించలేదు. ఏ కులమైనా సరే మా మధ్య పెరిగారు కాబట్టి మానవత్వంతో వ్యవహరిస్తాం. ఎవరు పోయినా ఊరంతా కన్నీరవుతుంది. మా పొలంలో పూడ్చుకుంటే మా అదృష్టంగా భావిస్తాం. మా బిడ్డలు బాగుంటారని మా నమ్మకం. పొలం లేని నిరుపేదలు ఎవరు చనిపోయినా మాపొలాల్లో పూడ్చుకునేందుకు అవకాశం ఇస్తాం.

అదృష్టంగా భావిస్తున్నా ఆనందరెడ్డి, పాతగుంట



పాతగుంటలో సోమవారం చనిపోయిన వెంకటేష్ ఆచారి అంత్యక్రియలను మా పంట పొలంలోనే పూడ్చుకోవాలని అవకాశం ఇచ్చాను. కుల పరంగా మేం రెడ్డి అయినా, అతను ఆచారి అయినా మాకు బేధభావం లేదు. మా పొలంలో పూడ్చుకున్నందుకు వెంకటేష్ ఆచారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మా పొలంలో మరో పది రోజుల్లో వేరుశనగ పంట చేతికొస్తుంది. అయినా అవకాశం ఇచ్చాం. మా గ్రామంలో ఇది ఎప్పటినుంచో ఆచారంగా వస్తోంది.

స్మశానం కోసం గలాటాలు చూశా : సరస్వతి, తిరుపతి వైకుంఠపురం



ఎవరైనా చనిపోతే నా భర్త గంట ఊదేవాడు. నా భర్త వృద్ధుడు కావడంతో ఆ వృత్తిని నేను ఎంచుకున్నా. చనిపోయి మనిషి దూరమయ్యాడని కుటుంబసభ్యులు బాధపడుతుంటే, అద్దె ఇంట్లో శవం ఉంచరాదని, మా ఇంటి ముందు, పొలం వైపు శవాన్ని తీసుకెళ్లరాదని చూశాను. ఈ ఊరు చాలా ఆదర్శంగా ఉంది. బీడు పొలాలే కాకుండా, రైతులు పండించే పొలాల్లో రైతులు ముందుకు రావడం ఆదర్శనీయం.

'బ్లాక్‌డే' నిరసనల హోరు

ప్రజాశక్తి - యంత్రాంగం

లఖీమ్‌పురి కేరి రైతుల మరణానికి కారణమైన బిజెపి ఎంపి కుమారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లావ్యాప్తంగా సిఐటియు, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 'బ్లాక్‌డే' నిరసనలు జరిగాయి. కెవిబిపురంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటాల్డఉతూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు నిసన తెలిపామన్నారు. లఖింపూరికేరిలో రైతు నల్లాచట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న రైతులపై అక్కడి బిజెపి ఎంపి కుమారుడు జీపుతోలి తొక్కించి నలుగురు రైతుల మృతికి కారణమయ్యారని, అషిష్‌మిశ్రాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మంత్రివర్గం నుంచి అతని తండ్రిని తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శంకరయ్య, మురగేష్, రామయ్య, అంయ్య పాల్గొన్నారు.

నాగలాపురంలో... మండల కార్యదర్శి ఆర్.మురగేష్ ఆధ్వర్యంలో దినమణి, సుబ్బమ్మ, బాలాజీ, అముద పాల్గొన్నారు. **సత్యవేడులో..**మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అరుణాచలం, మురళి, శేఖర్, మునస్వామి, కృష్ణయ్య పాల్గొన్నారు. **గూడూరులో...** రైతుసంఘం కార్యదర్శి జోగి శివకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సురేష్, వెంకట రామిరెడ్డి, పుట్టా శంకరయ్య, మధు, అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు. **సూళ్లూరుపేటలో..** సుంకర అల్లెయ్య, కె.లక్ష్మయ్య, చంద్రశేఖర్, వేణు, ఆటో రమణయ్య ఆధ్వర్యంలో నిరసన జరిగింది. కేంద్ర ప్రభుత్వ గుండాగిరి వల్ల 850 మంది రైతులు ఉద్యమం సందర్భంగా అశువులు బాసారని అన్నారు. ఈ ప్రభుత్వ హత్యలకు కారణమైన కేంద్రమంత్రి కుమారుని అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు. **తిరుపతిలో..** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కేంద్రమంత్రి అజయ్‌మిశ్రాను, అతని కుమారుని ఆశిష్ మిత్రాలను పదవుల నుంచి తొలగించాలని నాలుగుకాళ్ల మండపం సర్కిల్లో మానవహారం నిర్వహించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డి. రవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, కె.రాధాక్రిష్ణ, మాగంటి గోపాలక్రిష్ణారెడ్డి, పి.హేమలత, సత్తార్ పాల్గొన్నారు.


కెవిబిపురంలో...

బాలుని కిడ్నాప్ ఉత్కంఠ

గంటల్లోనే కథ సుఖాంతం : ఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి సిటి, ఏర్పేడు

తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో తెల్లవారుజామున అపహరణకు గురైన బాలుడిని ఎట్టకేలకు పోలీసులు పది గంటల్లోపే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడంతో కథ సుఖాంతం అయింది. జల్లా ఎస్పీ వివరాల మేరకు... మంగళవారం తెల్లవారు జామున సుమారు 2 గంటల ప్రాంతంలో తిరుపతి ఏపీఎస్‌ఆర్టీసీ బస్టాండులో చెన్నై బస్ ప్లాట్ ఫామ్ రిజర్వేషన్ టికెట్ కౌంటర్ దగ్గర పురసువాకం, చెన్నై కి చెందిన అరుల్ మురుగన్ (2 సం.లు) అదృశ్యమయ్యాడు. తల్లిదండ్రులు మీనా, చంద్ర శేఖర్, అన్న మోఘన వసంత్ (8)తో పాటుగా నిద్రించారు. అయితే లేచి చూసేసరికి ఆ బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుపతి డిఎస్పి ఎ.సురేంద్ర రెడ్డి, రాత్రి డ్యూటి లో ఉన్న తిరుపతి సీసీస్ డిఎస్పి రవి కుమార్, ఈస్టు సిఐ మహేశ్వర రెడ్డి తమ సిబ్బందితో ప్రత్యేక బందాలుగా ఏర్పాటు చేసి, నలువైపులకు పంపి, గాలింపు చర్యలు చేపట్టారు. కేసును చేధించి తప్పిపోయిన పిల్లవాన్ని అవిలాల సుధాకర్ అను అతను అపహరించుకొని పోయినట్లు, తెలుసుకొని అతనిని అదుపులోకి తీసుకొని పిల్లవాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. సీసీటీవీ ఫూటేజ్ ద్వారా తప్పిపోయిన బాలుడిని ముద్దాయి అవిలాల సుధాకర్ అపహరించినాడని గుర్తించి, పోలీసు సోషల్ మీడియా విరివిగా బాలుడి ఫోటో తో ప్రచారం కల్పించి, బాలుడు, ముద్దాయిల కోసం తీవ్రంగా గాలించారు. విషయం తెలుసుకున్న ముద్దాయి అవిలాల సుధాకర్ అపహరించిన బాలున్ని ఏర్పేడు మండలం మాధవమాల గ్రామం లోని తన అక్క నెల్లూరి ధనమ్మ వద్దకు తీసుకొని వెళ్లి బాలున్ని వదిలిపెట్టి పరారయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసు బందం ఆమె వద్దకు వెళ్లి బాలున్ని క్షేమంగా స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి ఆవిలాల సుధాకర్ ను ఈస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకుని, సమగ్రమైన విచారణ చేపట్టారు. ముద్దాయి అక్క ధనమ్మ ను, కొంత మంది అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామన్నారు. ఈ కేసును అతి వేగంగా ఛేదించి బాలుని ఆచూకీ కనిపెట్టడానికి కషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పి అభినంధించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి పరిపాలన వెంకట్రావు, ఎస్బి డిఎస్పి గిరిధర, తిరుపతి డిఎస్పి సురేంద్ర రెడ్డి, ఈస్ట్ సీఐ మహేశ్వర రెడ్డి, కేసును చేదించిన సిబ్బంది పాల్గొన్నారు.


బిడ్డను తల్లివద్దకు చేర్చిన పోలీసులు

మాధవమాలలో ఆచూకీ లభ్యం

ఏర్పేడులో..తెల్లవారుజామున ఆర్టీసీ బస్టాండ్‌లో కిడ్నాప్ అయిన బాలుని అవిలాల సుధాకర్ ఆటోలో తీసుకెళ్లి ఏర్పేడు మండలం మాధవమాల గ్రామంలో సుధాకర్ అక్క ధనమ్మకు 3.30 గంటలకు అప్పగించాడు. ఉదయం టీవీలలో, ప్రసారమాధ్యమాలలో కిడ్నాప్ అయినట్లు సమాచారం ఉండడంతో మాధవమాల సర్పంచి కరీముల్లాకు తెలపగా, ఏర్పేడు సిఐ శ్రీహరి సిబ్బందితో ధనమ్మను, పిల్లవాన్ని సురక్షితంగా స్టేషన్‌కు తరలించారు. బిడ్డలు లేకపోవడం వల్ల కిడ్నాప్ చేసినటుల తెలుస్తోంది.


కిడ్నాప్ అయిన బిడ్డ ధనమ్మ వద్ద

టిటిడి ఎలక్ట్రిక్ బస్సు చోరీ నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలో రెండు కోట్ల విలువైన శ్రీవారి ఉచిత ఎలక్ట్రిక్ బస్సు చోరీ కేసును పోలీసులు ఎట్టకేలకు చేధించారు. సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో ఎలక్ట్రికల్ బస్సు అపహరణకు గురైంది. టీటీడీ అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు అక్టోబర్ 2 వ తేదీన తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో దొంగను పట్టుకున్నారు. నిందితుని నుంచి దొంగిలించిన ఎలక్ట్రికల్ బస్సు తాళం చెవిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మహారాష్ట్రకు చెందిన నిలావర్ విష్ణుగా గుర్తించారు. అతని తల్లి దండ్రులు హైదరాబాద్ లో నివసించేవారు. అయితే విష్ణు తల్లిని అతని తండ్రిని 2015లో హత్య చేసి జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. అనంతరం ముద్దాయి విష్ణు, అతని అక్కను హైదరాబాద్ పోలీసులు సైదాబాద్ ప్రభుత్వ బాలల సంరక్షణ కేంద్రంలో చేర్పించారు. 2020 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసిన అనంతరం డాన్ బాస్కో చేతివత్తులు నేర్పించే కేంద్రానికి తరలించారు. అయితే 2021 సంవత్సరంలో విష్ణు సైకిల్ దొంగతనం చేసి పారిపోయాడు. అప్పటి నుంచి జల్సాలకు అలవాటు పడిన ముద్దాయి పలు నేరాలకు పాల్పడినట్లు తమ విచారణలో వైల్లడైందని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనూ తిరుమలకు వచ్చిన ముద్దాయి.. యాత్రికుల బస్సులో ఫ్రీగా తిరుగుతూ.. అదను చూసుకొని బస్సును దొంగిలించాడు. ఎలాంటి ఆధారాలు లేని కేసును చేధించడంలో ప్రతిభ చూపిన అదనపు ఎస్పీ విమల కుమారి , తిరుపతి క్రైమ్ డిఎస్పి రవికుమార్,తిరుమల వన్ టౌన్ సిఐ జగన్మోహన్ రెడ్డి క్రైమ్ సీఐ అమర్నాథరెడ్డి, క్రైమ్ పార్టీ సిబ్బంది ఏఎస్ఐ నాగరాజు, హెచ్ సిలు నాగరాజు, రవి ప్రకాష్ పిసీలు వేణుగోపాల్ నాగరాజు శెట్టి వారిని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అభినందించి రివార్డులు ప్రకటించారు.



అడవినే నమ్ముకున్నాం

మా బతుకులతో ఆడుకోవద్దు

కొత్త దుకాణాలు ఏర్పాటు చేయొద్దు పాపవినాశనం షికారీల వేడుకోలు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

ఎన్నో ఏళ్లుగా తిరుమలలోని పాపవినాశనంకు వచ్చే యాత్రికులనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని, కొత్త దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారనే సమాచారంతో తిరుమల పాపవినాశనంలో దుకాణాలు నిర్వహించే షికారీలు, స్థానిక దుకాణదారులు మంగళవారం స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి తిరుపతి కపిలతీర్థం వద్ద గల అటవీశాఖ కార్యాలయం వద్ద జిల్లా అటవిశాఖ అధికారికి తమ గోడును వినిపించారు. దశాబ్దాల కాలంగా అడవిలో దొరికే చిన్న వేర్లు, పుష్పాలను అమ్ముకుంటున్న తమను అడవిలో వేర్లు తీయవద్దని, పూసలు వంటి వస్తువులనే విక్రయించుకోవాలని అటవీశాఖ అధికారులే చెప్పారని షికారీలు తెలిపారు. ఇన్నేళ్లుగా ఎటువంటి వివాదాలు లేకుండా వ్యాపారాలు చేసుకుంటున్న తరుణంలో ఉన్నట్టుండి కొత్త దుకాణాలకు అనుమతులు వచ్చాయని, చిన్నపాటి చెక్కఅరలను ఏర్పాటు చెయ్యడానికి కొలతలు తీసుకున్నారని, కొలతలు తీసుకున్న వారిని ఎదురించే ధైర్యం లేక ఇలా జిల్లా అటవిశాఖ అధికారికి చెప్పుకోవడానికి ఇంత మంది అంగళ్ళను మూసి వచ్చామన్నారు. షికారీలుగా తాము గత నాలుగు ఐదు దశాబ్దాలుగా పాపవినాశనంలోనే ఉంటూ అడవికి రక్షణగా నిలుస్తూ బతుకుతున్నామని, ఇప్పుడు అటవిశాఖ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆర్డర్ ద్వారా ఇప్పటికి అంగళ్లు కలిగిన వారినే పేదవారిగా ఎలా నిర్ధారించారో అర్ధం కావడం లేదన్నారు. వాస్తవానికి గతంలో తమ ఆర్ధిక పరిస్థితిపై అధికారులే విచారణ చేసి దాదాపు 80 కుటుంబాల వారు నిరుపేదలుగా అధికారులే నిర్ధారించారని తెలిపారు. తమ బతుకులు దెబ్బతినేలా జిల్లా అటవీశాఖ అధికారి చర్యలు తీసుకోరని, ఆయనపై తమకు విశ్వాసం ఉందన్నారు.


అటవీ అధికారికి విన్నవించేందుకు వచ్చి

స్థలంలేని చోట....సదాశివం, దుకాణదారుడు



పాపవినాశనంలో ఇప్పటికే దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి స్థలం లేదని, ఇప్పుడు 37 మందికి దుకాణాలు ఏర్పాటు చేయిస్తే ఇప్పటి వరకు చాలీచాలని సంపాదనతో బతుకుతున్న మేము ఏమి చేయాలి. అధికారులు మా పరిస్థితిని ఆలోచించి సముచిత నిర్ణయాన్ని తీసుకోవాలి.

పాపవినాశనంనే నమ్ముకున్నాం : కందన్



తరాతరాలుగా పాపవినాశనంనే నమ్ముకొని బతుకీడుస్తున్న మమల్ని ఇక్కడి నుండి తరిమేయాలని ప్రయత్నాలు చేస్తున్నారా అనే అనుమానాలు ఉన్నాయి. గతంలో డిఎఫ్‌ఓ సతీష్ రెడ్డి కొత్త దుకాణాన్ని అడ్డుకున్నారు. ఇప్పుడు మాకు న్యాయం చేయాలి.

మమల్ని తొలగించే శక్తి వారికుంది వేల్ మురగన్, షికారీల నాయకుడు(తలైవర్).

అడవినే నమ్ముకుని జీవిస్తున్న మమల్ని అక్కడ నుండి తొలగించేశక్తి ఇప్పుడు కొత్త దుకాణాలు ఏర్పాటు చేసుకోనే వారికి ఉంది. అడవికి నిప్పు అంటుకున్నా, అక్రమదారులు అడవిలోకి చొరబడుతున్నా అడ్డుకుని అడవిని కాపాడుతున్నాం. మాకు పర్మిషన్ వచ్చింది. మేము ఎక్కడైనా షాపులు పెడతామంటే మేము ఏమి కావాలి, మా కుటుంబాలు ఏమి కావాలి. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి..




'రీసెర్చి ఫెలోషిప్' అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ


వీసీకి వినతిపత్రం ఇస్తూ...

ప్రజాశక్తి - క్యాంపస్శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు పరిశోధన చేస్తున్న ఫెలోషిప్ లేని పరిశోధక విద్యార్థులకు యూనివర్శిటీ రీసెర్చ్ ఫెలోషిప్ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్ మాట్లాడుతూ వెనుకబడిన బడిన రాయలసీమ ప్రాంతంలోని ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు పరిశోధన చేస్తున్న ఆర్ట్స్, హ్యూమానిటీస్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులు అనేక మంది పరిశోధన భతి లేకపోవడం తో కనీసం మెస్ లకు వెళ్ళి భోజనం చేయడానికి సాహసించక అర్థాకలితో తమ పరిశోధనలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే రాష్ట్రంలో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో ఫెలోషిప్ లేని విద్యార్థులకు యూనివర్శిటీ రీసెర్చ్ ఫెలోషిప్ పథకం కింద నెలకు 5వేలు పరిశోధక భతి ఇస్తున్నారని తెలిపారు. వీసీ స్పందిస్తూ పాలకమండలి సమావేశంలో చర్చించి పథకం అమలు అయ్యేలా తన వంతు బాధ్యతను నెరవేరుస్తానని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు అక్బర్, అశోక్, తేజ, నాయకులు శివ, వెంకటేష్, భరత్, విజయ్ తదితరులు ఉన్నారు.

గౌరవవేతనం జమ అభినందనీయం : డాక్టర్ ప్రవీణ్

తిరుపతి సిటి : చర్చి పాస్టర్లకు గౌరవ వేతనాన్ని అందరి అకౌంట్లో జమ చేయడం అభినందనీయమని బిషప్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని ఆ సంఘం నాయకులు సత్కరించారు. ఇంకా సగం మంది పాస్టర్లకు గౌరవ వేతనం అందడం లేదని, వారినీ జాబితాలో చేర్చాలని కోరారు. దళిత క్రైస్తవులకు వ్యతిరేకంగా ఉన్న 98 జీవోను రద్దు చేయాలని కోరారు. మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ మెరుగు నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి పాల్గొన్నారు



పొలిటికల్ సైన్స్‌తో ఉపాధి అవకాశాలు

విభాగాధిపతి ఆచార్య బివి మురళీధర్



ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని 2023-24 విద్యాసంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఏపీ పీజీ సెట్ 2023 లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అర్థశాస్త్రంలో ఉన్నతమైన అవకాశాలు ఉంటాయని విభాగాధిపతి ఆచార్య బివి. మురళీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ పీజీ సెట్ 2023 లో పొలిటికల్ సైన్స్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అన్ని రకాల సదుపాయాలతో పాటు ఉన్నతమైన ఉపాధి అవకాశాలు ఉంటాయని వెల్లడించారు. ఎస్వీయూలోని పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులో 40 సీట్లు, మేనేజ్మెంట్ కోటాలో ఆరు సీట్లు ఉంటాయన్నారు. విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతి గదులు, డిజిటల్ తరగతి గదుల సౌకర్యముతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన గ్రంథాలయంలో పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి ప్రత్యేకమైన అర కలిగిన పుస్తకాలు ఉన్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా నిర్వహించే యుజిసి నెట్, రాష్ట్రస్థాయిలోనే స్లేట్, సివిల్ సర్వీస్ పరీక్షలు ఐఆర్ఎస్ వంటి సంస్థలలోని వివిధ ఉద్యోగాలకు పొలిటికల్ సైన్స్ ప్రామాణికం అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే గ్రూప్ 1 నోటిఫికేషన్ లలో కానీ, గ్రూప్ 2, గ్రూప్ 3, సచివాలయం ఉద్యోగాలు, ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్, ఇతర పోటీ పరీక్షలలో పొలిటికల్ సైన్స్ ప్రధాన భాగంగా ఉంటుందని వివరించారు. పొలిటికల్ సైన్స్ లో పీజీ కోర్సు చేసిన తర్వాత విద్యార్థులకు పీజీ, డిగ్రీ, ఇంటర్, న్యాయవిద్య కళాశాలలో పొలిటికల్ సైన్స్ బోధించడానికి మంచి అవకాశాలుంటాయన్నారు. విదేశాల్లో ఎన్నో విశ్వవిద్యాలయాలు ఆర్థిక శాస్త్రం పీజీ చేసిన విద్యార్థులకు ఎన్నో ఉన్నతమైన అవకాశాలను కల్పిస్తున్నాయన్నారు. ప్రతి సెమిస్టర్ లోనూ విద్యార్థులకు అవగాహన తరగతులతో పాటు, దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో బ్యాంకింగ్ రంగంలో, పొలిటికల్ సైన్స్ రంగంలో నిష్ణాతులైన అధ్యాపకులు, ఆచార్యులు, పరిశోధకులు, రచయితలచే ప్రత్యేకమైన తరగతులు, సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైనటువంటి విశ్లేషణాత్మకమైన ప్రశ్నలు వాటికి సంబంధించిన జవాబులతో పాటు వివిధ కోచింగ్ సెంటర్లు అందించే మెటీరియల్ కు సంబంధించి అంశాల పైన విశ్లేషణ, చర్చలు విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఎస్వీయులోని పొలిటికల్ సైన్స్ కోర్స్ లో పీజీ కోర్సు చేసిన విద్యార్థులకు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎక్కడైనా ఉపాధి అవకాశాలు ఉన్నాయని సూచించారు.

రోడ్డు నిర్మాణాలకు రూ. కోటి 60 లక్షలు మంజూరు చేయండి..

నాయుడుపేట ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - నాయుడుపేట: నాయుడుపేట మార్కెట్ కమిటీ పరిధిలో వ్యవసాయ పొలాల్లో రోడ్ల నిర్మాణాలకు నిధులు ఒక కోటి 60 లక్షల రూపాయలు మంజూరు చేయాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నాయుడుపేట ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి కోరారు. మంత్రిని నెల్లూరులోని ఆయన నివాసంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సమక్షంలో నాయుడుపేట ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, తంబిరెడ్డి సురేష్ రెడ్డిలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి గోవర్ధన్ రెడ్డికి శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయుడు పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సంబంధిం చిన కొన్ని ప్రతిపాదన లను ఆయన ముందుంచారు. నాయుడుపేట మార్కెట్ కమిటీ పరిధిలో



మంత్రి గోవర్ధన్‌రెడ్డిని అభినందిస్తున్న నాయుడుపేట ఎఎంసి చైర్మన్

వ్యవసాయ పొలాల్లో రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఒక కోటి 60 లక్షల రూపా యల ప్రతిపాదనలను మంత్రికి అందించారు. నాయుడుపేట మార్కెట్ కమిటీ సెస్ వసూళ్లలో ఇప్పటికే జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని మంత్రికి తెలిపారు. గ్రామీణ ప్రాంత పంట పొలాల్లో రోడ్ల నిర్మాణాలను ఏర్పాటు చేసి రైతు లను ఆదుకోవాలని వారు కోరారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- 102.5 గ్రాముల బంగారం
- 4 ద్విచక్ర వాహనాలు 1 ఎల్ఈడి టివి
- 7.3 లక్షల ఆస్తి స్వాధీనం

ప్రజాశక్తి - పిచ్చా టూరు: ఆంధ్ర తమిళనాడు రాష్ట్రంలో నేరాలు పాల్పడుతున్న ఆరు గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి వీరి వద్ద నుంచి 102.5 గ్రాముల బంగారం, 4 ద్విచక్ర వాహనాలు, 1 ఎల్ఈడి టివి స్వాధీనం చేసుకున్నట్లు పుత్తూరు డిఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. మండల కేంద్రమైన పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుత్తూరు రూరల్ పరిధిలో నేరాలుఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ పర్యవేక్షణలో పిచ్చాటూరు ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో క్రైమ్ బృందాలను ఏర్పాటు చేసి చోరీలపై నిఘా పెట్టడంతో చోరీ లపై నిఘా బృందాలకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పిచ్చాటూరు మండలం శ్రీరామపురం గ్రామం వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా చిత్తూరు జిల్లా కెవిబి పురం మండలంలోని నాలుగు ఇళ్లల్లో చోరీకి పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారు. చోరీకి పాల్పడిన 102.5 గ్రాముల బంగారం, 4 ద్విచక్రవాహనాలు, ఒక ఎల్ఈడి టివి నిందితుల నుంచి రికవరీ చేశామన్నారు. తమిళనాడు అరక్కోణం చెందిన ఎస్.పొన్నుమణి (27), తిరువళ్లూరుకు చెందిన ఏ.శంకర్ (26) కె.ప్రదీప్ (23) నిత్యనందం (23) పిచ్చాటూరు మండలం శ్రీరామ పురం గ్రామానికి చెందిన సి.ఆనందన్ అలియాస్ పాప (22) సి.అజిత్ (23) ఉన్నట్లు తెలిపారు.అరెస్ట్ అయిన నిందితులపై కేసు నమోదు చేసి సత్యవేడు జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపరచి రిమాండ్ కు తరలిస్తున్నామన్నారు. ఏ 1 నిందితుడు పొన్ను మణి గతంలో 18 దోపిడీ దొంగతనాల కేసులతో పాటు పీడీ యాక్ట్ లో సేలం



జైల్లో 18 నెలలు పాటు శిక్ష అనుభవించాడు. ఏ 2 శంకర్ దోపిడీ దొంగతనాలకు పాల్పడినట్లు వివిధ కేసుల్లో ఉన్నట్లు తమిళనాడు పలు పోలీస్ స్టేషన్ ల్లో కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ దర్యాప్తులో సహకారం అందించిన క్రైమ్ సిబ్బందిని పుత్తూరు డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్సై వెంకటాచలం రాజు దాము హెడ్ కానిస్టేబుల్ వెంకట ముని ఉదయ్ భాస్కర్ ఉదయ్ కుమార్ కమలాకర్ ఉదయ్ గిరి మునెయ్య, ఏకాంబరం, రామచంద్ర పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం కలకలం

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: గుర్తు తెలియని మృతదేహం మంగళవారం కలకలం సృష్టించింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని నాగనందాపురం సమీపంలోని తెలుగు గంగ కాలువలో కొట్టుకు వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సహాయంతో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు పూర్తిగా కుళ్లిపోయి ఉండడంతో మృతదేహాన్ని గుర్తించేందుకు ఇబ్బంది పడ్డారు. మృతదేహం వెంట దుస్తుల్లో ఉన్న ఫోన్ నెంబర్లు, ఫోటో లో ఎస్ఐ నాగార్జున రెడ్డి గుర్తించే ప్రయత్నం చేశారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-పెళ్లకూరు: జిల్లాలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. పెళ్లకూరు మండలంలోని ఎగువ చావలి గ్రామ వద్ద నేషనల్ హైవేపై ట్రక్కులను నుండి బొగ్గులోడుతో రేణిగుంట వైపు వెళుతున్న లారీలో ఇద్దరు డ్రైవర్లు ప్రయాణిస్తుండగా ఏలుమలై సురేష్ (36) చావలి గ్రామ వద్ద సుమారు రాత్రి రెండున్నర గంటల ప్రాంతంలో లారీ దిగి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లడంతో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. విషయం తెలుసుకున్న మరో డ్రైవర్ ఇంటికి సమాచారం తెలుపుతున్న సమయంలో ఒరిస్సా నుండి రేణిగుంట వైపు అల్యూ మినియం లోడుతో వెళుతున్న లారీ ఈతనిని ఢీ కొనడంతో దుర్మరణం చెందాడు. పెళ్లకూరు మండల ఎస్ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలం చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేణిగుంట : తూకివాకం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు పాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. తిరుపతికి చెందిన వెంకటరమణ కేఎల్ఎం హాస్పిటల్ సర్కిల్ నుండి ద్విచక్ర వాహనంలో తన మిత్రులతో కలిసి తిరుపతికి వెళుతుండగా తూకివాకం పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనం వెళుతుండడంతో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు సువర్ణ అవకాశం

ప్రజాశక్తి-పాకాల: ఇదివరకు ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశమని కళాశాల ప్రిన్సిపాల్ జీవేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి, మే నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులు కాని విద్యార్థులు అంతకు ముందు పరీక్షలో రాసి ఫెయిల్ అయిన వారు తక్షణమే పరీక్ష ఫీజు చెల్లించి 2024 మార్చి నెలలో పబ్లిక్ రాయవచ్చన్నారు. పరీక్షలు, తరగతులకు హాజరు కావచ్చని తిరుపతి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పాకాల జూనియర్ బాలికల కళాశాలను మంగళవారం సందర్శించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ పాస్ అందరూ ఉపాధి పొందాలని ఉద్దేశంతో ప్రభుత్వం చొరవతో ఇంటర్మీడియట్ అధికారులు ఈ చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లైఫ్ సైన్స్ బిజినెస్ ఇంక్యుబేటర్ ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం అనే కోర్సులో ట్రైనింగ్ పొందిన వారికి సర్టిఫికెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మష్రూమ్ ఫామింగ్ ఫర్ ఆంట్రప్రెన్యూర్స్ అనే అంశంపై డాక్టర్ రవీంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయంలో మష్రూమ్ కల్టివేషన్ పై బిజినెస్ చేయడానికి, ఇండస్ట్రీ పెట్టడానికి మెలకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, ఎల్సిబి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జీవనజ్యోతి, కోర్స్ కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ సావిత్రి సుజాత పాల్గొన్నారు.

ఆహార పదార్థాల కల్తీ పరీక్షలు నిర్వహణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ మైక్రో బయాలజీ తిరుపతి మంగళవారం డిపార్టుమెంట్లో ఆఫ్ బయోకెమిస్ట్రీ, ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ విద్యార్థినులు ఆహార పదార్థాల కల్తీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ జయమాధురి, సువర్ణ లతా దేవి, చండీకుమారి, కాంట్రాక్ట్ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా అంజూరు జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షు డు అంజూరు తారక శ్రీనివా సులు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వందలాది అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అంజూరు శ్రీనివాసులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని వారు కోరుకున్నారు. కాగా అంజూరు జన్మదినం పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో బాలింతల సౌకర్యార్థం నాలుగు వాటర్ కూలర్స్, అన్నదానం నిర్వహిం చారు. మొదట వైఎస్ ఆర్ విగ్రహం వద్ద భారీ కేకును ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో అంజూరు శ్రీనివాసులు కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఆయన కుటుంబ సభ్యులతో కలిసి వాయు లింగేశ్వరుని దర్శించుకు న్నారు. పలువురు అభినందించారు.

నష్ట పరిహారంకోసం రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి -పెళ్లకూరు:పెళ్లకూరు మండలంలోని అక్క గారి పేట గ్రామానికి చెందిన కొంతమంది రైతులు సిఐటియు ముకుంద ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 71 జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందలేదని నష్టపరిహారం అందే వరకు రిలే నిరాహార దీక్ష చేస్తామని ఫ్లెక్సీ తో ఎమ్మార్వో ఆఫీస్ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు ముకుంద మాట్లాడుచూ సర్వే నంబర్ 497 నందు10 ఎకరాల 50 సెంట్ల భూమిని 20 మందికి ప్రభుత్వం కేటాయించిందని అందులో ఏడు మంది భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందలేదని ఈ విషయమై హైవే పనులు మొదలైనప్పుడు నుండి నష్టపరిహారం కోసం తిరుగు తున్నామని అయినా న్యాయం జరగలేదని న్యాయం జరిగే వరకూ న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి ,వెంకటేశ్వర్లు ,సుందరయ్య, సులోచనమ్మ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో శాసనసభ స్పీకరు తమ్మినేని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం ఏపీ శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఫెడరేషన్ నిరసన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లాలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఏపిఎస్ఆర్‌టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళం, అలిపిరి, తిరుపతి, సత్యవేడు, వెంకటగిరి, వాకాడు, గూడూరు, సూళ్లూరుపేట డిపోలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జోనల్ కార్యదర్శి భాస్కర్, జిల్లా అధ్యక్షులు డి. మల్లికార్జున మాట్లాడుతూ ప్రధానంగా జీవో నెంబర్ 70, 71 రద్దు చేయాలని, 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, సింగల్ క్రూ డ్యూటీలను రద్దు చేయాలని, ఘాట్ రోడ్డు ఆపరేషన్‌లో డ్రైవర్ల మీద ఒత్తిడి తగ్గించాలని, ఆర్టీసీ హాస్పిటల్ నిర్మించాలని, వెహికల్స్ కండిషన్ మెరుగుపరచాలన్నారు. నూతన బస్సులు కొనుగోలు చేయాలని, స్పేర్ పార్ట్స్ అందుబాటులో ఉంచాలని, తనిఖీ విధానంలో మార్పులు రావాలని, పెండింగ్ కేసులు పరిష్కారం చేయాలని, 2017 పే అరియర్స్ ఎస్‌బిటి, ఎస్ఆర్‌బిఎస్ సొమ్ము చెల్లించాలని ఆర్టీసీ హాస్పిటల్ డాక్టర్స్ ట్రీట్మెంట్ విధానంలో మార్పులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎస్ ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి శివ కుమార్, కేపీ రెడ్డి, శ్రీనివాసులు, రమణయ్య, ఆర్.కష్ణయ్య ఎస్ఆర్. చంద్ర, నజీర్ భాష, కేవి సుబ్బయ్య, ఉదయభాస్కర్, ఏవీ రెడ్డిరాయలు, టిఆర్ కుమార్, శివలింగం, ఈశ్వరయ్య, విఆర్ నాయుడు ఎన్‌వికే రెడ్డి, నాగరాజు, లోకనాథం, సాల్మన్, శ్రీధర్, రాము, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

6న చలో విజయవాడను జయప్రదం చేయండి

- తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆటో, మోటార్, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టిడబ్ల్యుఎఫ్) ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ ఆరవ తేదీ ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6 వ తేదీ నిర్వహించనున్న చలో విజయవాడను జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య పిలుపు నిచ్చారు. గూడూరు పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం మార్కెట్ సెంటర్ వద్ద ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆ సంఘం పట్టణ అధ్యక్షులు పి. లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.వి.రమణయ్య మాట్లాడుతూ పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలు, పెనాల్టీలు వెంటనే తగ్గించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మిక రవాణ రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సాధనకు జీవో నెంబర్ 21ను వెంటనే రద్దు చేయాలని, వాహనాలు నిలుపుకునేందుకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, ప్యాసింజరు ట్రక్కులు ఇతర వాహనాలకు కొనుగోలు చేసేందుకు బ్యాంకుల నుండి తక్కువ



సమావేశంలో మాట్లాడుతున్న ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు

వడ్డీతో రుణాలు అందించాలని, గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఆ సంఘం పట్టణ అధ్యక్షులుగా వి.కోటయ్య, ఉపాధ్యక్షులుగా కె.సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా బి రమేష్, సహాయ కార్యదర్శిగా బిపెంచలయ్య, ట్రెజరర్‌గా బి వెంకటేష్, కమిటీ సభ్యులుగా సిహెచ్‌సురేంద్ర, ఎస్‌కె రఫీ, పి మహేష్, యం కోటేశ్వరరావు, కె దినేష్, అర్ సురేంద్రను ఎన్నుకున్నారు.

ప్రజా ప్రగతి ట్రస్ట్ చేయూత

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: మండలంలోని చెన్నవారిపాలెం ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయడంలో భాగంగా మండల విద్యాశాఖాధికారి సరస్వతి చేతుల మీదుగా ప్రజాప్రగతి ట్రస్టు గ్రంథాలయ పుస్తకాలను మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సరస్వతి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని, దాని కోసం పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను పిల్లలందరూ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ప్రజాప్రగతి ట్రస్టు కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పిల్లలందరికీ వారి స్థాయిని ఆధారంగా ఆరు స్థాయిలలో తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలలో పుస్తకాలు అందించారు. వాటిని పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరూ వినియోగం చుకోవా లన్నారు. పాఠశాలలకు చేయూత నందించిన ప్రజాప్రతిష్ట వారికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి మరింత సహకారాన్ని అందించే దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పుష్పజ్యోతి, ప్రజా ట్రస్టు క్లస్టర్ కోఆర్డినేటర్లు , వాలంటీర్ అనూష పాల్గొన్నారు.

జడ్‌పిటిసి చొరవతో తలసీమియా బాధితులకు పెన్షన్ మంజూరు

ప్రజాశక్తి-పాకాల: మండలంలో దీర్ఘకాలికంగా బాధపడుతున్న ముగ్గురు తలసీమియా వ్యాధిగ్రస్తులకు పెన్షన్ 10 వేలు రూపాయలు మంజూరు అయిందని జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి జడ్‌పి సమావేశంలో మంగళవారం పాకాల మండల జడ్‌పిటిసి నంగా పద్మజా రెడ్డి తులసేమియా వ్యాధిగ్రస్తుల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి నెలకు పదివేల రూపాయల పెన్షన్ మంజూరు అయ్యేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో వివిధ రకాలైన మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఆయన స్ఫూర్తితోనే మండలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ముగ్గురు చిన్నారులకు ప్రతి నెలా నెలకు ఒకసారి 10వేలు రూపాయలు పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నా రన్నారు. పాకాల మండలంలో ఎన్నడూ లేని విధంగా మండల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన ఉచిత



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి (ఫైల్)

వైద్య శిబిరం ద్వారా మండల ప్రజలు,రోగులు అనేకమంది లబ్ధి పొంది ఆరోగ్యంగా ఉండాలన్నారు. బాధి తుల తల్లిదండ్రులు కూలి పని చేసి జీవ నం సాగిస్తున్నారని, కూలి పని చేసు కుని జీవనం సాగిస్తూ తమ బిడ్డలను కాపాడుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి జిల్లా జడ్పీ సమావేశంలో పై అధికారు లతో చర్చించి బాధిత చిన్నారులకు ప్రతినెల పదివేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయించామన్నారు. పాకాల గ్రామ పంచాయతీ పరిధిలో ఇద్దరు చిన్నారులు దీర్ఘకాలికమైన తల సేమియా వ్యాధితో బాధ పడుతున్న వారికి నెలకు పదివేల రూపా యలు, చిన్న గోర్పాడు పంచాయతీ పరిధిలో ఒక చిన్నారికి దీర్ఘకాలిక మైన తల సీమియా వ్యాధితో బాధపడుతున్న మండలంలో మొత్తం ముగ్గ రు చిన్నారులకు పెన్షన్ మంజూరు చేశారన్నారు. ఇది తెలుసు కున్న పలువురు అధికారులు నాయకులు జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిని అభినందించారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సభ

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని పాపా నాయుడుపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ మేకలతూర్ లలిత కరుణాకరన్ అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. అన్ని శాఖల అధికారుల పనితీరు, గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రజలు, పంచాయతీ కార్యదర్శి ఎం హరికృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి జైపాల్ , సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గూడూరు పురపాలక సంఘ పరిధిలోని 7 అర్బన్ హెల్త్ సెంటర్స్ లలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిసు_్తన్నామని గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 వ తేదీన జి.ఎస్.ఆర్ మునిసిపల్ పాఠశాల లో, 7 న అర్బన్ హెల్త్ సెంటర్ చిల్లకూరులో , 10 న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల తిప్పవరపాడులో నిర్వహించనున్నారు. 18 న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల , గూడూరులో, 24 న జిల్లా పరిషత్ హైస్కూల్ నెల్లటూరు, 27 న జిల్లా పరిషత్ బాలుర పాఠశాల చెన్నూరులో, 30 న చెన్నూరు - 3 వ సచి వాలయంలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నామని , ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని గ్రామ సచివాలయం 2 పరిధిలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేణిగుంట మండల ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులచే డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందించారు.

కోట : కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ను కొత్తపట్నం ఉపసర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాదరావు ఇచ్చేశారు. అనంతరం గ్రామస్తులకు అందిస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట ఎంపీడీవో భవాని, వైసీపీ మండల కన్వీనర్ పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి,కోట ఎంపీటీసీ ఎస్.కే.మోబిన్ భాష,మాజీ జడ్పిటిసి సభ్యులు, కొత్తపట్నం ఉపసర్పంచ్ ఉప్పల.ప్రసాద్ గౌడ్,వైస్ ఎంపీపీ ఉప్పల. శేషయ్య గౌడ్,పంచాయతీ సెక్రెటరీ అల్లా బక్షు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

బల్లి దుర్గాప్రసాద్ అందరికీ మిత్రులు..

- జయంతి వేడుకల్లో కోట సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, అందరినీ ఆప్యాయంగా పిలిచే మన సున్న నాయకుడు మాజీ మంత్రి బల్లి దుర్గాప్రసాద్ రావు అని సాయి సత్సంగ నిలయం నిర్వాహకులు కోట సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద మాజీ మంత్రి బల్లి దుర్గాప్రసాద్ రావు 67వ జయంతి వేడుకలను వైసిపి యువ నాయకుడు యోగి రాజు (శ్రీనివాసులు రాజు)ఆధ్వర్యంలో దుర్గాప్రసాద్‌రావు అభిమా నులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోట సునీల్ కుమార్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కోటా సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గ ఎమ్మెల్యే గా నాలుగు సార్లు గెలిచి ఒక్క సారి మంత్రిగా భాధ్యతలు చేపట్టిన బల్లి దుర్గాప్రసాద్ రావు నియోజక వర్గ అభివృద్ధే తన లక్ష్యంగా పనిచేశారన్నారు. సమస్యలపై ఎవరూ ఫోన్ చేసినా స్పందించి వారి సమస్యల పరిష్కారం కోసం ముందుండే వారని, ఆయన బాటలో తనయుడు బల్లి కల్యాణ్ చక్రవర్తి ఉన్నారని వివరిం చారు.ఈ కార్యక్రమంలో యోగి రాజు మాట్లాడుతూ బల్లి దుర్గాప్రసాద్ రావు ఒక్క నాయకుడిగా కాకుండా తన పట్ల కుటుంబ సభ్యుడిగా ఉండే వారన్నారు. ఆయన సాన్నిహిత్యాన్ని తాను ఎప్పుడూ మరవ లేనన్నారు. ఆయన తనయుడు బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఎమ్మెల్సీ గా ప్రజల ఆదరణ పొందుతూ ప్రజల్లో మమేకమవుతున్నరన్నారు.ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు బాబురెడ్డి, మాజీ ఎంపిటిసి, జిల్లా అట్రాసిటీ కమిటీ సభ్యులు వాకాటి ప్రభాకర్, నాయకులు పెటేటి చంద్రనీ ల్, దాసరి వెంకటేశ్వర్లు గారా వంశీ, ఆకాష్, ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కోట : మాజీ మంత్రి బల్లి దుర్గాప్రసాద్ సేవలు మరువలేనివని చెందోడు పంచాయతీ వైసీపీ యువ నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం కోట మండలంలోని శ్రీ కోటమ్మ ఆలయంలో బల్లి దుర్గాప్రసాద్ రావు 67వ జయంతి వేడుకలు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం 150 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోట బిట్ 2 ఎంపిటిసి షేక్ మొభీన్ బాషా, సీనియర్ జర్నలిస్ట్, ప్రజాబంధం ఎడిటర్ మీజూరు మల్లికార్జున్ రావు, వార్డ్ మెంబర్ పేర్నాటి కిరణ్, మురళి, బల్లి దుర్గా ప్రసాద్ రావు అభిమానులు పాల్గొన్నారు.

అమరలో సెరెబ్రల్ పాల్సి వ్యాధిగ్రస్తులకు ఉచిత సర్జరీలు

- ఫౌండేషన్ ద్వారా ఉచిత సేవలు
- చైర్మన్ డాక్టర్ గౌరినేని ప్రసాద్

ప్రజాశక్తి- రేణిగుంట : సెరెబ్రల్ పాల్సి వ్యాధిగ్రస్తులకు అమర ఆసుపత్రిలో ఉచిత చెకప్ లు, సర్జరీలు చేస్తామని అమర ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ గౌరినేని ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం రేణిగుంట మండలంలోని కరకంబాడి సమీపంలోని అమర ఆసుపత్రిలో జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ గౌరీనేని ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ సెరెబ్రల్ పాల్సి డే అక్టోబర్ 6 సందర్భంగా సెరిబ్రల్ పాల్సీ వ్యాధి గ్రస్తులకు ఉచిత పరీక్షలు, ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. చిన్నపిల్లలు పుట్టి నప్పుడు నుండి లేవలేక, కూర్చోలేక నడుములు నిలబడక, కండ రాలు పెరగక వ్యాధితో బాధపడుతుంటారని తెలిపారు. తల్లి గర్భంతో ఉన్నప్పుడు జ్వరంతో బాధపడు తుండడం వల్ల గర్భంలో ఉన్న బిడ్డకు మెదడులో ఏర్పడిన లోపంతో పుట్టిన బిడ్డలకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. సెరెబ్రల్ పాల్సీతో బాధ పడుతున్న వ్యాధి. గ్రస్తులకు అమర ఆసుపత్రిలో ఉచిత చెకప్‌లు. సర్జరీలు చేస్తామని తెలిపారు. సెరెబ్రల్ పాల్సి వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్షలు ఆపరేషన్లు చేసి చేసి మందులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ అవకాశం అక్టోబర్ మూడు నుండి పదవ తేదీ వరకు మాత్రమే అన్నారు. చిన్న పిల్లలలో సాధారణ నైపుణ్యాల అభివృద్ధి ఆలస్యం కావడం అంటే ఉదాహ రణకు పాకడం, నడవడం లేదా మాట్లాడక పోవడం వంటి సమస్యలు కండరాలలో బలం రాక పోవడం, కండ రాలలో సమతుల్యత లేక పోవడం, వణుకు లేదా అసంక ల్పిత కదలికలు, మూర్ఛ జ్ఞాపక శక్తి సమస్యలు చిన్నపిల్లల్లో ఎలాంటి ఎముకల సమస్యలు లేదా నరాల సమస్యలు ఉన్నా ఉచితంగా ఏడు రోజులపాటు డాక్టర్ పరీక్షించి అవసరమైన వాళ్లకి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తారన్నారు. సెరెబ్రల్



వ్యాధి గ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని పిలుపు నిచ్చారు. అమర హాస్పిటల్ ప్రముఖ చిన్నపిల్లల ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ చిన్నపిల్లల్లోని సెరిబ్రల్ పాల్సీ ముందస్తు గుర్తింపుతో సకాలంలో సంరక్షణ సరైన మద్దతు అందిస్తే సెరిబ్రల్ పాల్సీ వ్యక్తులు సంతృప్తికర జీవితం గడుపుతారన్నారు.

అమర ఫౌండేషన్ ద్వారా చికిత్సలు

సెరెబ్రల్ వ్యాధిగ్రస్తులకు అమర ఫౌండేషన్ ద్వారా ఉచిత పరీక్షలు ఆపరేషన్లు నిర్వహిస్తామని డాక్టర్ గౌరనేని ప్రసాద్ పేర్కొన్నారు. లాభాపేక్షతో కాకుండా సేవాదృక్పథంతో సేవ చేస్తున్నట్లు తెలిపారు. సెరెబ్రల్ వ్యాధిగ్రస్తులు అవకాశాన్ని సద్విని చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అమర ఆసుపత్రి చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వేణుగోపాల్, పిఆర్‌ఓ మునినాధం, మార్కెటింగ్ మేనేజర్ నరసింహ పాల్గొన్నారు.

బ్లాక్ డే విజయవంతం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: దేశ వ్యాప్తంగా కిషన్ సభ కార్మిక సంఘాలు పిలుపు మేరకు మంగళవారం పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డేకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్. మాట్లాడుతూ సమస్యలు పట్టించు కోవడం లేదని, కార్మిక చట్టం అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌కేయం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించడంలేదన్నారు. కొత్త కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు అమలుతో కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పురుషోత్తం, రమేష్, బొబ్బిలి, సుబ్రహ్మణ్యం శివ, సుబ్రమణ్య పిళ్లై పాల్గొన్నారు.



గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సప్తగిరి కాలనీ పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ టిడిపి కమిటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, బిసి సెల్ ఉపాధ్యక్షులు సుబ్బు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ నాగభూషణమ్మ, ఉప సర్పంచ్ అశోక్ కుమార్ రెడ్డి, కార్యదర్శి విజయ భాస్కర్‌కు వినతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లా బాష, గోపి, నారాయణ, కేశవ, వెంకటసుబ్బమ్మ, ఈశ్వరి, రవి, బాలకష్ణ, నాగభూషణం, అశోక్, గంగాదేవి, సంధ్య పాల్గొన్నారు.



గ్రామ సభలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న టిడిపి నాయకులు